




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 12 ఆగస్టు 2025

పేజీలు : 10


## వరుస దొంగతనాలతో జంకుతున్న జనం

- పోలీస్ శాఖకు పెద్ద సవాల్ గా మారిన చోరీలు
- నిత్యం పెట్రోలింగ్ చేస్తున్నామంటున్న పోలీసులు.
- నిత్యం దొంగతనాలకు పాల్పడుతున్న టార్గెట్ దొంగలు
- దొంగల ముఠాను
- పట్టుకునేవరకు ప్రజలలో తొలగని భయం

## దేశ ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే తిరంగా ర్యాలీ

, భారత్ అమృత్తోత్సవ్ కోసం లోక్సభలో చట్టం,,

ఆపరేషన్ సింధూర్ భారత్ ఆత్మ గౌరవ పోరాటం,,

,,, కనకణంలో దేశభక్తి పెంపొందించుకోవాలి,,,,

ప్రధాని మోడీ ప్రపంచానికి రోల్డ్ మోడల్ ,

,,, తిరంగా యాత్ర తో జాతీయ జెండా ఎగరాలి,,

,,,, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాల్దాస్ మల్లేశం గౌడ్,,,,

పేట పట్టణంలో వైభవంగా జాతీయ జెండాలతో అతిపెద్ద తిరంగా జెండాతో దేశ ర్యాలీ,,



### 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్

# మాత్రలు వేసుకోవాలి




- పి.ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.
- పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల అడ్డుపడతాయి.
- నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం.
- జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు . నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు.

## మంత్రి పదవి ముఖ్యం కాదు..

## అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్ఠానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్‌కు సన్నద్ధమయ్యే

## వారికి సాయం చేస్తాం : భట్టి

**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్– 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్– 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. విజయవంతంగా రెండో సంవత్సరం ఈ పథకం అమలు చేస్తున్నామని, రూ. లక్ష చెక్కును అభ్యర్థులకు అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. బీటెక్‌లో కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించి జేఎన్‌టీయూ రెగ్యులేషన్-2025ను జేఎన్టీయూ ఇటీవల జరిపిన సమావేశంలో అధికారులు ఆమోద ముద్ర వేశారు. అన్ని యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్) మూసాయిదాపై ఇందులో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కాలేజీల నుంచి సూచనలు స్వీకరించి, సిద్ధం చేసిన తుది నివేదికను అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం సమావేశంలో సమర్పించారు. ఈ సమావేశంలో తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలను అధికారులు ఆమోద ముద్ర వేశారు. ఈ విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం నుంచి క్లాసులు ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులకు సెప్టెంబరు 12వ తేదీ నుంచి 14 వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 1200 మంది ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ మేరకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) సీట్లు కేటాయించింది. జోసా కౌన్సెలింగ్ తర్వాత దాదాపు 13,727 సీట్లు మిగిలిపోయాయి. అందులో ఎన్ఐటీల్లో 4,500, ట్రిపుల్ ఐటీల్లో 3 వేల వరకు సీట్లు ఉన్నాయి. మిగిలినవి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లో ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు సీశాబ్ 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన తొలి విడతలో అన్ని సీట్లను కేటాయించినట్లు సమాచారం. ఈ కోటాలో 1,595 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1,515 మందికి సీట్లు కేటాయించినట్లు సీశాబ్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## మైనర్ బాలికతో నాలుగో పెళ్లి...

## కానిస్టేబుల్ పై కేసు

**నల్గొండ :** సూర్యాపేట జిల్లాలో ఓ పోలీస్ కానిస్టేబుల్ నిత్య పెళ్లి కొడుకుగా మారాడు. అవకాశం దొరికితే చాలు పెళ్లి పీటలు ఎక్కుతున్నాడు. ఓ మైనర్ బాలికను సైతం కానిస్టేబుల్ వివాహం చేసుకోవడంతో కథ అడ్డం తిరిగింది. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు ఇప్పటి వరకు నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో మూడవ వివాహం ఏడాది కిందట సూర్యాపేట మండలానికి చెందిన ఓ మైనర్ బాలికతో జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయం ఇటీవల సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. బాలిక ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలో నివసిస్తున్నట్లు సమాచారం. బాలికతో పెళ్లి జరిగినట్లు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ దృష్టికి రావడంతో ఆయన విచారణకు ఆదేశించారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఆయన బాలిక నివాసానికి వెళ్లి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది.ఇక కృష్ణంరాజుపై ఇదే మొదటిసారి ఆరోపణలు కాదు. గతంలో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేశారు. అనంతరం ఆయనను నడిగూడెం స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం ఆయన సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా మైనర్ బాలికతో వివాహం నిబంధనలకు విరుద్ధమని, దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసేందుకు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మూడు రోజుల నుంచి సోషల్ మీడియాలో మైనర్ బాలికతో వివాహం వ్యవహారం వైరల్ కావడంతో కానిస్టేబుల్ కృష్ణంరాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

## ఉగ్రవాద నిర్మూలనే “ఆపరేషన్ సింధూర్”

## సురభి వాణి దేవి ఎమ్మెల్సీ

**“ఆపరేషన్ సింధూర్ “కవిత్వ సంకలనం ఆవిష్కరణ**

**హైదరాబాద్ :** పీ. వీ. సాహిత్య పీఠం. కరీంనగర్. ఢ శరత్ సాహితీ కళా స్రవంతి, కరీం నగర్ సంయుక్త ఆధ్వర్యంలో డా. సబ్బని లక్ష్మీనారాయణ గారి సంపా దకత్వంలో వెలువడిన ‘ఆపరేషన్ సిం దూర్’ కవిత్వ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 7న గురువారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీలుమాదాపూర్, హైదరాబాద్ నందు జరిగింది. ప్రముఖ కవి సంకేపల్లి నాగేంద్రశర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి శ్రీమతి సురభి వాణి ఎమ్మెల్సీ గారు, ముఖ్య అతిథిగా వచ్చి పుస్తకమును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి తరం దేశభక్తి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దేశభక్తి అంటే ఎవరి పనిని వారు క్రమ శిక్షణయుతంగా చేయడమే అని చెప్పారు. ఆమె రేషన్ సింధూర్ ఘటన లో మన దేశం చూపిన శౌర్యంను స్పూర్తిగా నేటి విద్యార్థులు తీసుకోవాలని చెప్పారు.

## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ

**విస్తరణ కోసం కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి గారు సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఒఎన్‌డిసి), గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జిఇఎం)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి గౌడ ముఖ్య నాయకుల సమావేశం




**హుస్నాబాద్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ మాట్లాడుతూ నాడు బహుజన వర్గాలను బానిసలుగా పీడించే నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆగస్టు 18న ఉన్నందున నియోజకవర్గ కేంద్రంలో వారం పాటు పాపన్న జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర ఉద్యమకారులు బత్తిని మొగిలయ్య గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. పాపన్న జయంతి సందర్భంగా సైదాపూర్ మండలం కొమ్ముగుట్టలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆగస్టు 17న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉన్నందున గౌడ కులస్తులు బహుజన వర్గాలను పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలించాలని కోరారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తిరుగుతూ గౌడకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు..గౌడ కులస్తుల సంక్షేమం కోసం రాబోయే భవిష్యత్తులో తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా అనేక సేవ, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర పరశురాం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమురయ్య , హుస్నాబాద్ గౌడ సంఘం నాయకులు పందిల్ల మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ గౌడ్, కోశాధికారి గట్టు రాములు గౌడ్, గాంధీనగర్ మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్, ముంజ నారాయణ గౌడ్, బుర్ర జగన్ గౌడ్, అక్కన్నపేట గౌడ సంఘం నాయకులు ఒగుల వేణి రవీందర్ గౌడ్, జాగిరి రవీందర్ గౌడ్, నారాయణ గౌడ్, వంగ రాజు గౌడ, మాటూరి ప్రేమ్ గౌడ్, పూదరి బిక్షపతి గౌడ్ సైదాపూర్ మండల గౌడ సంఘం నాయకులు పైడిమల్ల తిరుపతి గౌడ్, కనకయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తీగల పద్మనాభం గౌడ్, ఎల్కతుర్తి మండల గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, ఉత్కూరి రాములు గౌడ్, బత్తిని రవి, బత్తిని శ్రీనివాస్, భీమదేవరపల్లి మండల గౌడ నాయకులు మాచర్ల కుమారస్వామి గౌడ్, పూదరి రవీందర్ గౌడ్, జాన ప్రవీణ్ గౌడ్, పంజాల చటారి గౌడ్, మోడం సమ్మన్న గౌడ్, అనగోని రమేష్ గౌడ్, కోహెడ గౌడ సంఘం నాయకులు లింగం గౌడ్, రమేష్ గౌడ్, యాదగిరి గౌడ్, దుద్దెడ తిరుపతి గౌడ్, బొమ్మగాని ప్రశాంత్ గౌడ్, బండి వంశి గౌడ్, చిగురుమామిడి మండల గౌడ సంఘం నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగె పరశురాముల గౌడ్, పచ్చిమట్ల అఖిల్ గౌడ్, మామగాని బొమ్మగాని వెంకటేష్ గౌడ్, మార్క రాజు గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం





- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి
- మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి
- మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 11** మండల కేంద్రమైన కౌడిపల్లి లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ఉమాశంకర్ శర్మ పౌరోహిత్యంలో సాలె దుర్గమణి, శ్రీనివాస్ దంపతులు నవగ్రహ పూజ, వాస్తు పూజ గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నం రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్న చిన్నం రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జయరాం రాష్ట్ర కార్యదర్శి పద్మనాభం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, పోల జనార్ధన్, నవీన్, మంత్రి కృష్ణ, ఆంజనేయులు, భీమేష్, శ్రీనివాస్, శ్యాం కుమార్, వెంకటేశం, శంకరయ్య, రమేష్, యాదగిరి, నరేందర్, వీరేశం, కుండరికం గౌడ్, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, బి మల్లేశం, ఉడుత రాజు, జగన్, సందీప్, సంగమేశ్వర్, నర్సింలు, రమేష్ గౌడ్ రసూల్, పాషా, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవ అవగాహన సదస్సు.

**చిన్నశంకరంపేట(ప్రజాజోతి)ద** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలోని సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యాధికారిని సాయి సింధు అవగాహనకల్పించారు .వైద్యాధికారినిమాట్లాడుతూ, 1నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు అర్బెండజోల్ మాత్రలు పాఠశాలల్లో మాత్రమే పిల్లలకు ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి ఇవ్వరాదని పేర్కొన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లలో రక్తహీనత బుద్ధి మాంద్యం చదువుల పట్ల ఏకాగ్రత పొందుతుందన్నారు. నులిపురుగుల నిర్మూలన కోసం విస్తృత అవగాహన కల్పించి పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలని, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి ఈనెల 18వ తేదీన వారికోసం ప్రత్యేకంగా నివారణ మాత్రలు ఇస్తానని తెలిపారు.



పాఠశాలల నుండి ఒక నోడల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి సాయి సింధు, నాగరాణి, ప్రిన్సిపాల్ గీత తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ కి అదనపు భద్రత కల్పించాలి

**జిల్లా ఎస్పీని కలిసిన బీజేపీ శ్రేణులు**

**మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ పార్లమెంట్** సభ్యులు మాధవినేని రఘునందన్ రావు పై గత మూడు నెలల నుండి చత్తీస్గఢ్ నుండి ఐదు సార్లు నక్సలైట్లు అని చెప్పి బెదిరింపు కాలు రాగ. ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ నుండి బెదిరింపు కాల్ రావడంతో సోమవారం అదనపు భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాసు లు జిల్లా ఎస్పీ ని కలిసి మెమోరాండం సమర్పించారు.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీ గ్రామ గ్రామాలను వారు తిరగాల్సిన అవసరం ఉంది కాబట్టి వారికి హై సెక్యూరిటీని పెంచి మరియు ఏవైతే ఫోన్ కాల్స్ వస్తున్నాయో వాటిని ఎంక్వైరీ చేయించి దోషులను గుర్తించి శిక్షించాలని మెమోరండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు జిల్లా



ప్రధాన కార్యదర్శి ఏమ్మెలన్ రెడ్డి , ఓబీసీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ , పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ . బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి ఉన్నారు.

## బీటీ రోడ్డుపై ట్రాక్టర్ కేజ్ వీల్స్ నడిపిస్తే కేసు నమోదు చేస్తాం



**: ఎస్.ఐ. మధుసూదన రెడ్డి.**

**ఎన్. కల్హే ర్.11.ఆగస్టు. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర మైన కల్హేర్ మండల పరిధిలోని బీటీ రోడ్లపై ట్రాక్టర్ దమ్ము చక్రాలతో నడిపిస్తే ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ ఎస్.మధుసూధన్ రెడ్డి అన్నారు. దమ్ము చక్రాలకు ప్రత్యేక ప్లాస్టిక్ రూపంలో దొరికే ప్రత్యేక ప్లాస్టిక్ తొడుగులను దమ్ము చక్రాలు కొమ్ముచుకోవాలని ఎవరైనా దమ్ము చక్రాల కారణంగా రోడ్లు దెబ్బతిని త్వరగా పాడవుతాయని, దీంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. లక్షల ప్రజాధనంతో వేసిన రోడ్డులను కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యతని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు

## రోడ్డు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన యువకులు**

**జహీరాబాద్,ఆగష్టు 11( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహిర్ మండల్ పరిధిలో గల పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన యువకులు ఈరోజు రోడ్డు విషయమై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. పైడిగుమ్మల్ గ్రామ యువకులు మాట్లాడుతూ మా రోడ్డు నరకంగా, చినుకులు పడితే చాలు చెరువుల తలపిస్తుంది, ప్రయాణికులకు, వాహనదారులకు, రోడ్డు సమస్యవల్ల తీవ్ర ఇబ్బందులకు గురి కావలిస్తుందని, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు ఉండటంతో వాహనా దారులు ప్రయాణాలు సాగించలేక పోతున్నామని అన్నారు. గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డును త్వరగా రోడ్డు పనులు ప్రారంభించి మా ఊరి నష్టాలు తీర్చలని జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ యువకులు చీమల ప్రశాంత్, అనిల్ కుమార్, బడే రమేష్, కాడి వినయ్ కుమార్, డప్పు సుమన్,బందెల ప్రశాంత్, కొత్తూరు మోహన్, ఎర్రోని మోహన్, ఎర్రోని మోజస్, బడే శ్రవణ్, బడే వినోద్, ఓన్నపురం దేవేందర్, పైడిగుమ్మల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీవిల్స్ ట్రాక్టర్ తో రోడ్లపైకి వస్తున్నారా జరా జాగ్రత్త..ఎస్సై మహేష్



**సిర్గాపూర్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించిన వేలేకరుల సమావేశంలో ఎస్సై మహేష్ మాట్లాడుతూ. ..మండలం, మండల పరిధిలోని బీటి రోడ్లు, డాంబర్ రోడ్ పై కేజివీల్స్ ట్రాక్టర్ లను నడిపిస్తే రోడ్ దెబ్బతిని త్వరగా గుంతలుగా మారి వాహనాలు వెళ్ళడానికి ఇబ్బంది కరంగా మారుతున్నాయి. లక్షలు ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను కాపాడుకోవడం మన ప్రజలందరి బాధ్యతని, ట్రాక్టర్ యజమానులకు ముందస్తుగా పోలీసు వారి హెచ్చరిక. ట్రాక్టర్ లు కేజ్వీల్స్ తో రోడ్లపైకి వచ్చినపుడు పట్టీలు వేసుకొని నడపాలని ఎస్సై మహేష్ విజ్ఞప్తి చేశారు. పట్టిలు లేకుండా కేజ్వీల్స్ తో ఎవరైనా అలాగే నడిపిస్తే ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై మహేష్ అన్నారు.

# వరుస దొంగతనాలతో జంకుతున్న జనం








పోలీస్ శాఖకు పెద్ద సవాల్ గా మారిన చోరీలు

నిత్యం పెట్రోలింగ్ చేస్తున్నామంటున్న పోలీసులు.

నిత్యం దొంగతనాలకు పాల్పడుతున్న టార్గెట్ దొంగలు

దొంగల ముఠాను

పట్టుకునేవరకు ప్రజలలో తొలగని భయం

**కొల్చారం ( ప్రజాజ్యోతి) ఆగస్టు 11 :** వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు.కూత వేటు దూరం లో పోలీస్ స్టేషన్ ఉన్న నిర్భయంగా మండల కేంద్రమైన కొల్చారంలో జాతీయ రహదారి నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన దారిలో ఉన్న గ్రామ పురోహితులు శ్రీనివాస శర్మ ఇంట్లో గత పద్నాలుగు రోజుల క్రితం ఇంటీ గేట్,మెయిన్ డోర్ తాళాలు పగుల కొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువాలో ఉన్న 50 వేలు నగదును తస్కరించి ప్రహరీకి ఉన్న సోలార్ వైర్ కట్ చేసి అవతలి వైపు నుండి పారిపోయారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట్ లో ముప్పిడి కృష్ణ కు చెందిన తిరుమల రైస్ మిల్ లో చోరీ చేసిన దొంగలు బీరువా పగులకొట్టి 4 లక్షల నగదు ను ఎత్తు కెళ్లారు. స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించి సమగ్ర దర్యాప్తు జరుపుతు కేసును చెధించి దొంగలను త్వరలో నే పట్టుకుందామని ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా మరోసారి మండల కేంద్రం లో ఆదివారం రాత్రి అంగడి బజారులోని ముత్యం శ్రీనివాస్ కిరాణా షాపు శెట్టర్ తాళాలు పగులకొట్టి కౌంటర్ లో ఉన్న 40 వేలు రూపాయలు ఎత్తు కెల్లి బీభత్సం సృష్టి చారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామంలోని గ్రామపంచాయతీకి సంబంధించిన సింగిల్ ఫేస్ బోర్ మోటార్ దొంగిలించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సింగిల్ ఫేస్ బోర్ మోటార్ ఎత్తుకెళ్లారు. అలాగే పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా నిర్మాణంలో ఉన్న రెండు ఇళ్లకు సంబంధించిన సింగిల్ ఫేస్ బోర్ మోటర్ కేబుల్ వైర్ ను సైతం కట్ చేసి దొంగిలించారు. దీంతోపాటు వ్యవసాయ పొలం లో ఉన్నటువంటి సుమారు ఐదారు మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్ ను కట్ చేసి ఎత్తుకెళ్లినట్లు రైతులు వాపోయారు. ప్రజలు ఇంటికి తాళం వేసి ఎక్కడికైనా వెళ్లాలంటే భయంతో ఇలా వెళ్లి అలా తిరిగి వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వరుస చోరీలతో దొంగలను పట్టుకోవడం పోలీసులకు సవాల్ గా మారింది.వరుసగా శని, ఆదివారం రాత్రి దుండగులు దొంగ తనాలకు పాల్పడడంతో ప్రజలు, ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. సీసీ కెమెరాలలో నమోదైన రికార్డును పరిశీలించి భాదితుల ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ తెలిపారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎక్కడో ఓ చోట ప్రతి రోజు దొంగతనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తాళాలు వేసి ఉన్న ఇళ్లను,షాపులను టార్గెట్ గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీస్ లు రాత్రి వేల పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని చెపుతున్న నిత్యం దొంగతనాలు జరుగడంతో ప్రజలందరిని కలవరానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా వరుస దొంగతనాల ను పోలీసులు అరికట్టక పోతే పరిస్థితి చెజారి పోయే ప్రమాదం చోటుచేసుకుంటుందని చిరు వ్యాపారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# నులిపురుగుల నివారణే లక్ష్యం

వైద్యాధికారి రమేష్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** పరిశుభ్రతతోనే నులిపురుగులను నివారించవచ్చని వైద్యాధికారి రమేష్ స్పష్టం చేశారు.సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం పరిధిలోగల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో, కేజీబీవీ పాఠశాలలో, అంగన్వాడి స్కూల్స్ లలో, "నేషనల్ డివార్మింగ్ డే " సందర్భంగా సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర ఇవ్వడం జరిగిందని ప్రాథమిక వైద్య ఆరోగ్య వైద్యాధికారి రమేష్ తెలిపారు. సంవత్సరం నుండి రెండు సంవత్సరాల మధ్య పిల్లలకు1/2 టాబ్లెట్ను పొడిచేసి త్రాగిపించడం జరిగింది,అదేవిధంగా మూడు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ 1 టాబ్లెట్ నమలి మింగమని తెలియజేసమన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడం వల్ల రక్తహీనత, పోషకార లోపము, మానసిక శారీరక అభివృద్ధి మంచిగా ఉండనున్నట్టు పేర్కొన్నారు.నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రామ్ ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు ఆగస్టు నెలలో జరుపుకుంటామన్నారు. ఈ ప్రోగ్రాం భారత ప్రభుత్వం 2015 సంవత్సరం నుండి ప్రారంభించరని అన్నారు. నేడు మన మండలంలో కేజీబీవీ పాఠశాలలో నేషనల్ డివార్మింగ్ డే ( నులి పురుగుల దినోత్సవం ) ప్రారంభోత్సవం మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ తో పాటు, మండల విద్యాధికారి సత్యనారాయణ, డీపీఎం ఓ శ్రీరాములు, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీమతి ధరణి , ఎస్ మదన్మోహన్ ఎంపీహెచ్ ఈ ఓ , మార్త సూపర్వైజర్ , సిస్టర్స్ మజిద, కవిత, ఆశా కార్యకర్తలు మరియు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పని చేయాలి

ప్రజావాణిలో 66 దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 11 ఆగస్టు :** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించా లని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమా నికి కలెక్టర్ హాజరై వివిధ సమస్యలపై ప్రజలు అందించిన భూ సమస్యల- 36, ఇందిరమ్మ ఇండ్లు -10 ఇతర సమస్యలు -20 మొత్తం 66 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించడంలో చిత్తశుద్ధితో పనిచేయాలని వారి సమస్యలపై తక్షణం స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్ర మహిళల హక్కులపై అవగాహన కల్పించండి

బాధిత మహిళలకు అండగా భరోసా కేంద్రాలు

జిల్లా కేంద్రంలో భరోసా, సఖి సెంటర్స్ ను పరిశీలించిన

కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 11 ఆగస్టు :** సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కుల పై అవగాహన కల్పించాలని,లైంగిక దాడికి గురైన బాధితులకు అండగా భరోసా సెంటర్స్ రక్షణ కల్పిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల భరోసా , సఖి సెంటర్స్ ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా భరోసా సెంటర్స్ సందర్శించి లీగల్, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్మెంట్ రికార్డింగ్ చేయు గదులను పరిశీలించి భరోసా సెంటర్ నిర్వాహణ తీరును ఆరా తీశారు . బాధితులకు నైపుణ్యాలు నేర్పించి సమాజంలో అన్నారు.అనంతరం సఖి సెంటర్ ను సందర్శించి నిర్వహణ తీరును నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. సఖి సెంటర్ ద్వారా ఇప్పటివరకు 1391 కేసులు పెట్టామని 1131 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు,నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు భరోసానిచ్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం నిర్వాహకులు రేణుక, లీగల్ కౌన్సిలర్ నిర్మల, ఐపీ అసిస్టెంట్ ఎన్ రమేష్,మల్టీ పర్పస్ వర్కర్ .02 ఉమామహేశ్వరి సిబ్బంది భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగు రాలితో రాఖీ కట్టించుకుంట జిల్లా కలెక్టర్

**మెదక్ (ప్రజాజ్యోతి) 11 ఆగస్టు :**మానవీయ కోణం, ఉదారత స్వభావాన్ని మరోసారి చాటుకు న్నారు. ప్రజావాణి హాలులో సోమవారం దివ్యాంగు ర్యాలీతో రాఖీ కట్టించుకుని సోదర భావాన్ని తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి హాలు నందు ప్రజా సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు అదే సందర్భంలో దివ్యాంగురాలు తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరులో నెలకొన్న సమస్యలను కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి నిబంధనలు అర్హతలు పరిశీలించాలని డి ఎల్ పి ఓ ను ఆదేశించారు. అనంతరం దివ్యాంగురాలు కలెక్టర్ కు రాఖీ కట్టాలని వచ్చిన వికలాంగ సోదరీమణులను చూసి చలించిన కలెక్టర్ వెంటనే కుర్చీలోంచి లేచి వచ్చిరాఖీ కట్టించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోదరీ సోదరీమణుల అనుబంధాలను ప్రేమను రాగాలను పంచుకోవ దానికి రాఖీ పండుగ అద్దం పడుతుందని ప్రేమ, ఆప్యాయత అనేది చాటి చెప్పడానికి వైకల్యం అనేది అడ్డు రాదని , ఇది ప్రతి ఒక్కరి



హృదయాల్లో పది కాలాలపాటు పదిలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణిలో దరఖాస్తులు నిల్

: ఎమ్మార్వో హేమంత్ కుమార్




**సిర్గాపూర్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీవో నాగారం శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హరికృష్ణ, మండల ఆర్ఐ మదన్ మోహన్, ఇరిగేషన్ ఏఈ శ్రీవర్ధన్ రెడ్డి తదితరులు ప్రజావాణిలో పాల్గొన్నారు. అయితే మండల ప్రజల నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అధికారులు తెలిపారు.

# దివ్యాంగ పిల్లల్లో సామర్థ్యాలు పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయోగం

భవిత కేంద్రం రూపు రేఖలు మార్చే దిశగా పటిష్ట చర్యలు

14 లక్షల వ్యయంతో మౌలిక వసతులు కల్పన

జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తో కలిసిఎఫ్ ఎల్ ఎన్ కార్యచరణ ప్రణాళిక టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 11 :** భవిత కేంద్రం రూపు రేఖలు మార్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పక్కన ఉన్న భవితా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా భవిత కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న ఫిజియోథెరపీ, సౌకర్యాలను నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు.దివ్యాంగ పిల్లల్లో సామర్థ్యాలు పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడ తాయని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనంతరం 14 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న చేపట్టిన మౌలిక సదుపాయాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి



చేసి అందుబాటులోకి తీసుకురావాల న్నారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యచరణ ప్రణాళిక టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించి సంబంధిత వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ భవితా కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





**సంగారెడ్డి, ఆగస్టు 11,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ప్రజావాణి కి 40 దరఖాస్తులు ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ … ప్రజావాణి లో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి ,ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# భూభారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి), 11 ఆగస్టు :** భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా



మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే తిరంగా ర్యాలీ

, భారత్ అమృత్తోత్సవ్ కోసం లోక్సభలో చట్టం,,

ఆపరేషన్ సింధూర్ భారత్ ఆత్మ గౌరవ పోరాటం,,

,,, కనకణంలో దేశభక్తి పెంపొందించుకోవాలి,,,,

ప్రధాని మోడీ ప్రపంచానికి రోల్డ్ మోడల్ ,

,,, తిరంగా యాత్ర తో జాతీయ జెండా ఎగరాలి,,

,,,, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాల్దాస్ మల్లేశం గౌడ్,,,,

పేట పట్టణంలో వైభవంగా జాతీయ జెండాలతో అతిపెద్ద తిరంగా జెండాతో దేశ ర్యాలీ,,

,, పెద్ద ఎత్తున పాల్గొన్న కాలేజీ విద్యార్థులు కార్యకర్తలు నాయకులు,,,



ప్రజా జ్యోతి రామయంపేట్ 11 దేశ ప్రజల్లో మాతృ దేశభక్తి రేకెత్తించడానికి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఐక్యమత్యం దేశభక్తి ఉంటేనే మన దేశాన్ని మనం రక్షించుకోగలమని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్ దాస్ మల్లేశం గౌడ్ అన్నారు.ఆయన రామాయంపేట పట్టణంలో భారత్ అమృత ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ జెండా తో పాటు జాతీయ జెండాలు పట్టుకొని విద్యార్థులు ఏబీవీపీ బీజేపీ నాయకులు నిర్వహించిన ర్యాలీ అనంతరం మాట్లాడుతూ, ,భారతదేశం లో ఉన్న ప్రజలు జాతీయత భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,. ఈనాడు భారతదేశంపై పొరుగు దేశాలు చేస్తూ అమాయకులైన దేశ ప్రజలను తీవ్రవాదుల రూపంలో చంపివేయడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన ప్రభుత్వాలు చేయలేని సాహసాన్ని మన ప్రధాని నరేంద్ర మోడీ పాల్గంలో జరిగిన హింసకాండ కు బదులుగా పాకిస్తాన్ ను నిలువరించి ఆ దేశంలోకి చొచ్చుకపోయి దుండగులను హతమార్చారన్నారు. భారత సైన్యం అసమాన ప్రతిభతో చిన్నాభిన్నం చేయడంతోపాటు కాల్పులు జరిపిన జాతీయత ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి ఐక్యమత్యం చాటాలని కోరారు.. ఈ తిరంగా యాత్ర ద్వారా ప్రజలు జాతీయ దినోత్సవం నాడే కాకుండా ఎల్లప్పుడు జాతీయభావాలను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.. మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ దినాల్లో మాత్రమే కాకుండా జాతీయ జెండాలను స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించి దేశ స్వాతంత్రాన్ని మన కందించి ప్రాణాలర్పించిన వారి కోసం అప్పుడు ధ్యానించాలని అన్నారు.. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నాయకుడు రాగి రాములు మాట్లాడుతూ,, మనమంతా కలిసికట్టుగా లకు మతాలకు రాజకీయాలకతీతంగా జాతీయ భావాలను పెంపొందించుకొని ఒకరు సైనికునిగా అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అతి పెద్ద జెండాను పట్టుకొని కళాశాల మైదానం నుండి పట్టణవీధుల గుండా వందేమాతరం నినాదాలు చేస్తూ సిద్దిపేట్ చౌరస్తా నుండి 44వ జాతీయ రహదారి బస్టాండ్ ఎదురుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవిశాస్త్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్ గౌడ్. అల్లాడి రమేష్. చింతలశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్.ఎం ఎల్ ఎన్ రెడ్డి. ఓ బి సి జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ రావు జిల్లా కౌన్సిల్ నెంబర్ వెలుముల సిద్ధ రాములు. మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్.పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ రాజ్.నాగరాజు.పట్టణ ఉపాధ్యక్షుడు మార్కు వెంకటేష్. మంగలి భరత్. ప్రశాంత్ గౌడ్. ఏబీవీపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య

**సంగారెడ్డి , ఆగస్టు 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్, సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రెవిన్యూ , పోలీస్ , అగ్నిమాపక , పంచాయతీరాజ్, విద్యాశాఖ , వైద్య ఆరోగ్య , వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక , ఫారెస్ట్, పశు సంవర్ధక, తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని




శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి ,సి పి ఓ బాలశౌరి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ధర్మ సంరక్షణకు మహా యజ్ఞం

భక్తిశ్రద్ధలతో లక్ష జపం

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు

హాజరైన మాజీ మంత్రి చంద్రశేఖర్



**జహీరాబాద్,ఆగష్టు 11( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని, రైతులకు పుష్కలమైన పంటలు పండాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మృత్యు మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూతగిరి, మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10:55 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, 11:15 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారు కమివ బంధనన్ మృత్యో ముక్షీయ మామృతాయో" అనే మంత్రాన్ని లక్ష సార్లు జపించారు. 12:58 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ నిర్వహించారు. యజ్ఞానికి మాజీమంత్రి చంద్రశేఖర్, హైదరాబాద్, మియాపూర్ అడిషనల్ ఎస్పి సత్యనారాయణ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పీఠాధిపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాల శాలులకు సన్మానించారు. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు యజ్ఞానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిశ్రీగిరిమాత, జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు శ్రీపాద స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోటా శ్రీనివాస్, నాగన్న పాటిల్, బి కృష్ణ, గొల్ల నరసింహులు, న్యాలకంటి దత్తు, బోయిని ఎల్లన్న వైదిక పాఠశాల అర్చకులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు.

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్.



**కల్హ ర్. 11. ఆగస్టు ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గం సంబంధించి యువ నాయకుడు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, వివేకానంద స్వామి, అనిల్, పాండు, రమేష్, చందు స్వామి తదితరులు పాల్గొన్నారు

# 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

పి.ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.

పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల అడ్డుపడతాయి.

నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం.

జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**సంగారెడ్డి , ఆగస్టు 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు . నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుండి ఒక సంవత్సరం వయసు నుండి 19 వారందరికీ వయసులోపు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఈరోజు ఆగస్టు 11 జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా




ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, పోవడం లాంటి సమస్యలు అనేకం తలుస్తుతాయన్నారు ఈ సమస్యల నివారణ కోసం. పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇల్లు తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం బోదకాలు నివారణ డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఐఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల , ఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

కేసుల నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించరాదు

-ప్రజలు పోలీసులపై నమ్మకాన్ని మరింత గా పెంపొందించాలి

-పోలీసులకు గౌరవం అనేది వారి యూనిఫాం ద్వారా వస్తుంది.

-వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 11** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదటగా స్టేషన్లో ఉన్న ప్రతి ఒక్క పోలీసు ఎలాంటి విధులను నిర్వర్తిస్తున్నారు, సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాల పై నిఘా ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సత్వర పరిష్కారం చూపించాలని, ప్రజలలో పోలీసులు కీర్తి పెంచే పక్షపాతం లేకుండా రివర్డ్స్, అవార్డ్స్, గుర్తుంపు అందే విదంగా దానిని సక్రమంగా ధరిస్తూ విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలకు పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలు పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పూర్తి అప్రమత్తలతో విధులను నిర్వర్తించి ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూడాలన్నారు. కష్టపడి పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందిచలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని,సిబ్బంది నిజాయితీతో విధుల నిర్వర్తించాలని,జిల్లా వాసులకు సరైన న్యాయం సరైన సమయంలో అందజేసేలా కృషి చేయాలన్నారు.కేసుల నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పట్టణాన్ని వివిధ భాగాలుగా విభజించి ఎస్ఐ అధికారుల పర్యవేక్షణతో కేటాయించి కేసులను కేసుల విధంగా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు.తదుపరి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల పై, కేసుల దర్యాప్తుపై, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు, పట్టణంలో జరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ పై, బీట్ సిస్టం, పెట్రోలింగ్, డయల్ 100, జరుగుతున్న నేరాల ను తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు.ఐఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సిఐ రంగాకృష్ణ, వెల్దుర్తి ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు. మాదకద్రవ్యాల రవాణా.




ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు.

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి

**కల్హే ర్. 11. ఆగస్టు ట ప్రజా జ్యోతి ఊ** సంగా రెడ్డి జిల్లా జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ . పారితోష్ పంకజ్ ఆదేశాలతో కల్హార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమ నిర్వహించడం జరిగింది మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి కో కాయిన్ నిషేధం గురించి, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి సెల్ఫోన్ డ్రైవింగ్ గురించి ,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాల గురించి మహిళలపై జరుగుతున్న నేరాల గురించి 100 డయల్ మరియు సి టీం 181 గురించి, బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా. 1098 గురించి 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీం నెంబర్ గురించి అంటరానితనం గురించి వివిధ అంశాలపైన అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా ఎస్. ఐ. మధుసూదన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ హాజరు కావడం జరిగింది.

## లైసెన్డ్ సర్వేయర్ల శిక్షణ రెండో విడత

సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈనేష్

**సంగారెడ్డి , ఆగస్టు 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లైసెన్డ్ సర్వేయర్ల శిక్షణ రెండో విడతలో భాగంగా 132 మంది అభ్యర్థులకు ఈనెల 18 నుంచి శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈనేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన ఈ 132 మంది ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు. వీరికి 50 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తొలివిడతలో 160 మందికి శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇందులో శిక్షణ పూర్తి చేసుకున్న 129 మందిని జిల్లాలోని 28 మండలాలకు కేటాయించామని, వీరికి ప్రస్తుతం క్షేత్ర స్థాయి శిక్షణ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాయికోడ్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) వర్షాలు కురుస్తున్న** నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు యూసుఫ్ పూర్ మరియు కుస్నూర్ గ్రామాల వాగుల లేవల్ బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహిస్తుండడంతో తన సిబ్బందితో పరిశీలించారు. ప్రయాణించే వాహనదారులకు, గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. రైతులు, ప్రయాణికులు వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే సాహసం చేయరదని తెలిపారు. అత్యవసరం పరిస్థితులలో 100 డయల్ కు గాని లేదా 8712661852 కు ఫోన్ చేయాలని సూచించారు.

# డిఆర్డిఏ జిల్లా మహిళా సమైక్య లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

కలెక్టర్ ఏవో కి వినతి పత్రం అందజేతా



**సంగారెడ్డి , ఆగస్టు 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-సంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ మహిళా సమాఖ్యలో జరిగిన అక్రమాలపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలనీ, అక్రమాలకు అడ్డగా మార్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్ అన్నారు. ఈరోజు జిల్లా కలెక్టరేట్ లో ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం తెస్తున్న అనేక పథకాల్లో కొంతమంది అధికారుల అండదండలతో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత రెండు సంవత్సరాల నుండి జిల్లా సమాఖ్య లో జరిగిన వివిధ లావాధేవీలలో ఖర్చులు తక్కువ అయితే ఎక్కువ ఖర్చులు అయినట్లు బిల్లులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఈ అంశాలన్నీ ఇప్పటికే పత్రికలో వచ్చాయని అయినా అధికారులు ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం లో దానికి పునాది రాయి, అందులో నింపిన మట్టి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కొత్త భవనాలను నిర్మాణం చేపట్టేందుకు పాత భవనాలను కూల్చినప్పుడు అక్కడి రాయిని, మట్టిని డిఆర్డిఏ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తీసుకోచ్చి వాడుకున్నారాని తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని కాపాడడం అక్రమాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులది కాని డిఆర్డిఏ అధికారులు బాధితరహితంగా వ్యవహరించడం దారుణమన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ లు కిరాయికి వేలం వేసినప్పుడు ఒక్క షాపుకి కిరాయి కింద 25,000/- పైన 20,000/- అని పేపర్ లో నోటిఫికేషన్ ఇచ్చి నచ్చిన వారికి కొందరికి ఇచ్చి ఇప్పుడు లోలోన కిరాయి తగ్గించారన్నారు. నూతనంగా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినందుకు దానికి సంబదించిన మొత్తం ఖర్చు ఎల్ఓసీఎల్ వారే పెట్టారు.. కాని దానిలో నిర్వహణ డిపాజిట్ కోసం 40లక్షలు కాకుండా మరో 10లక్షల వరకు అదనంగా జిల్లా సమాఖ్య ఖాతా నుండి తీసి ఖర్చు చేసినట్టు అనుమానాలు ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులు, సిబ్బంది అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ మాకు ఎవరు ఏం చేయరులే అని దానితో ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వేరే జిల్లాలకు ట్రాన్స్ఫర్ అయినా మళ్లీ సంగారెడ్డి జిల్లాకు ట్రాన్స్ఫర్ చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. తక్షణమే ఈ అవినీతి పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం వెలకట్టలేనిది

**మండల విద్యాధికారి బుచ్చనాయక్,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 11:** ప్రభుత్వ పాఠశాలకు దాతలు అందిస్తున్నారు సహకారం వెలకట్టలేనిది అని శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చ నాయక్ అన్నారు,సోమవారం నాడు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ఎంపీపీఎస్ ఎదుల్లాపూర్,ఎంపీపీఎస్ గూడూరు ప్రాథమిక పాఠశాలలకు ఎంఈఓ బుచ్చా నాయక్ సమక్షంలో మౌత్ పీస్,స్పీకర్ అందించడం జరిగింది,ఈ సంధర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ జి.ఎం.ఆర్ ఫౌండేషన్ వారు గత సంవత్సరం నుండి శివ్వంపేట మండలంలో అనేక పాఠశాలల కు, సామగ్రి అందించారు అని ఇక ముందు కూడా ఇలానే ఇతర పాఠశాలల కి కూడా వారి సహకారం ఉండాలని కోరడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండ ముందు,, ,ముందు,,, ఇంకా సహకారం అందిస్తాం అని తేలిపారు. ఈ కార్యక్రమములో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీ, మాధురి, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అరుణ, సురేఖ, రేణుక, మాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నాకు దరిచేరవా?

›ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్లో పేరు నమోదు కాలేదు.

›గ్యాస్ విద్యుత్ బిల్లు ఇందిరమ్మ ఇల్లు కు అనర్హులయ్యాను



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన దరఖాస్తులు తీసుకున్నారని నా దరఖాస్తు ఆన్లైన్లో పేరు నమోదు చేయలేదని దీంతో ప్రభుత్వపరంగా ఎలాంటి సబ్సిడీలు పొందకుండా అధికారులు చేశారని చిన్న శంకరంపేట మండలంలోని శాలిపేట గ్రామానికి చెందిన నర్రబాబు సోమవారం మండల కార్యాలయ ఆవరణలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన దీనాస్థితిని తెలిపారు. తన ఇంటికి విద్యుత్ జీరో బిల్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు వంటివి తనకు రావడంలేదని మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆయన వాపోయారు. అధికారులు స్పందించి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తును ఆన్లైన్లో ఎక్కించి తన కుటుంబానికి వర్తించే పథకాలు సబ్సిడీలు అందేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## తడక్కల్లో ఆగస్టు 14న నిర్వహించే ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి:

ఎంఆర్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అబ్రహం



**కల్హ్ ర్. 11. ఆగస్టు ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ద్వారా తలపెట్టిన మహాసభ విజయవంతం చేయాలని. ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో తడ్కల్ మహాగర్జన సన్నాహక సభను అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ సన్నిహితులు అభిమానులు సంఘటజీవులు అన్ని వర్గాల సభండ వర్గం వర్గాలు వచ్చి విజయవంతం చేయాలని ఎం.ఎస్పీ జిల్లా అధ్యక్షుడు, ఖేడ్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అబ్రహం అన్నారు. సోమవారం బీబీపేట్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 14న తడ్కల్లో జరిగే సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని పేర్కొన్నారు. చేయాలన్నారు. బాబురావు, ప్రకాష్, అశోక్, మహేందర్. రాజు. లచ్చమ్మ బాలమ్మ. సాయమ్మ. తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

మండల విద్యాధికారి బుచ్చనాయక్



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 11:** కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని మండల విద్యాధికారి బుచ్చనాయక్ అన్నారు.సోమవారం పెద్దగొట్టి ముక్కల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె.శ్రీవల్లి 545 మార్కులు 2000 నగదు బహుమతి,జి. పరమేశ్వరి 524 మార్కులు 1500 నగదు బహుమతి,ఎ.అక్షయ 516 మార్కులు 1000 నగదు బహుమతి, జి.భానుశ్రీ 508 మార్కులు,1000 నగదు బహుమతి,ప్రశంసా పత్రాలు అందించి శాలువాలతో సన్మానం చేశారు.అలాగే తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు కూడా ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుంకరి కృష్ణ మాట్లాడుతూ,,విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ స్థాయిలో గ్రామం పేరు నిలబెట్టాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, జిఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు రవికుమార్, వంశీ, హరిబాబు, రాజు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి:

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .

వాగులు పొంగిపొర్లుతున్నాయి అటువైపు ప్రజలు వెళ్లకుండా చూడాలి

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలను ఖాళీ చేయించాలి

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్




**సంగారెడ్డి , ఆగస్టు 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ప్రావిణ్య జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మున్సిపల్, పోలీసు ,వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు జిల్లాలోని వాగులు వంకలు చెరువులో కుంటలు పొంగిపొర్లుతున్నాయని అటువైపుగా ప్రజలు వెళ్లకుండా అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువుల నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కట్టలు, తూములు తెగే అవకాశాలున్న ప్రాంతాల్లో ముందస్తు గా బారికేట్లు ఏర్పాటుచేయాలని నీటిపారుదల శాఖకు ఆదేశాలు జారీ చేశారు. కాలువలు, చెరువుల్లో పిల్లలు, పెద్దలు ఈతకు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట ఇసుక బస్తాలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు . విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రజలు దగ్గరగా వెళ్లకుండా చర్యలు చేపట్టాలని, వర్షాల సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు పశువులు దగ్గరగా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖఅధికారులను ఆదేశించారు భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని. భారీ వర్షాల కారణంగా అంటూ వ్యాధుల ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు అన్ని మండల కేంద్రాలలో వ్ కేంద్రాలలో స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని వేసి పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని మంజీర పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగు నివారణకు మాత్రలు పంపిణీ

రాయపోల్ మండల వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్

**రాయపోల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి**దజాతీయ నులిపురుగు, పైలేరియా నివారణలో భాగంగా పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్, మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూలి పురుగు,పైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ , డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నులి పురుగు పైలేరియా వ్యాధులు రాకుండా ప్రజలందరూ ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణ తగ్గించాలని వాటి ద్వారానే వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్ అనే పరాన్నజీవి వలన ఫైలేరియా వ్యాధి వస్తుందని, తొలిదశలో సాధారణంంగా ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించవని సంక్రమిత శరీరభాగాలలో మంట, ఎర్రబడటం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.10 సంవత్సరాల తర్వాతనే పూర్తి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దోమల ద్వారానే ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. నులి పురుగు నివారణ కోసం డీఈసీ 1 నుంచి 19 సంవత్సరాల వరకు వయసు గల వారికి మాత్రలు



పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగులు నివారణ నిమిత్తం ఆల్బెండాజోలు మాత్రలు ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీటీచర్ లు ఇట్టి మాత్రలు పిల్లలకు మింగించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా 2948 మంది 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు వెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది.పాఠశాలకు హాజరు కాని పిల్లలకు ఈ నెల 18 న వేసి 100 శాతం లక్ష్యన్ని అదిగ మించాలని ముందుకెళ్లుతున్నాము. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్వో సుగంధ లత, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

చిన్నకోదూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్




**చిన్నకోదూరు ప్రజాజ్యోతి ఆగస్టు 11** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నకోదూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ సిద్దిపేటలో చక్రధర్ గౌడ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘానికి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి సిద్దిపేట కార్యకర్తలు అందరం కలిసి ఫిర్యాదు చేస్తే క్రమశిక్షణ సంఘం ఎక్కడ సస్పెండ్ చేస్తుందో అనే ఉద్దేశ్యం తో చక్రధర్ గౌడ్ ముందుగానే ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీనీ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ లపై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి పూటకో పార్టీ మారుస్తూ ఒక రాజకీయ వ్యభిచారి లాగా మారి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి తన మీద ఉన్న తన వ్యక్తిగత రేప్ కేసులు చీటింగ్ కేసులు, మాఫీ చేసుకోవడానికి అధికార పార్టీలో చేరి పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం సిగ్గుచేటు అన్నారు సిద్దిపేట కార్యకర్తలలో జోష్ నింపుతూ కార్యకర్తలను నాయకులను ఏకం చేస్తూ పార్టీకి కోవట్లుగా పని చేసే వాళ్లను ఏరివేస్తూ పార్టీనీ సిద్దిపేట లో బలోపేతం చేస్తూ ఉంటే అది ఓర్వలేని ఈ చక్రధర గౌడ్ హరీష్ రావుకు అమ్ముడుపోయి తన వ్యక్తిగత పేడ్ వర్కర్లను ఏర్పాటు చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులపై సోషల్ మీడియాలో పిచ్చిరాతలు రాపిస్తూ పార్టీకి కోవర్టుగా పనిచేస్తున్నాడు ఇంకోసారి మా నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక చీరేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్య దర్శి పాకాల భూపతి రెడ్డి చిన్నకోదూరు మాడల్ ఏస్సీ సెల్ మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్ చిన్నకోదూరు మండల్ ఏస్సీ సెల్ కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి చంద్రశేఖర్ సీనియర్ నాయకులు పుచ్చాకాయల వెంకట్ రెడ్డి,బాలేంల రాజిరెడ్డి గొట్టిపర్తి చందు మంద శ్రీకాంత్ బెజ్జంకి అనిల్ మీసం శేషు చిక్కుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు